# కలెక్టర్‌కే మైక్ కట్...!

-కమిషనర్ మెడకు రోజుకో వివాదం
-ఈగో వల్లనే ఇదంతా ఎవరొచ్చినా డోంట్ కేర్ బిల్డప్
-కలెక్టర్‌కే మైక్ లేకుండా చేసిన ఘనుడు



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జనవరి 22 :** కోరుట్ల మున్సిపాలిటీ ఇన్‌ఛార్జ్ కమిషనర్ తీరంతా కూడా వివాదస్పదమే. ఎలా అంటే రోజుకో వివాదం మెడలో వేసుకునే రకం అన్నమాట. ఇదంతా కూడా ఆయన ఈగో వల్లనే అనేది సుస్పష్టం. ఎవరైతే నాకేంటి అనే ధోరణితో ప్రవర్తించడం... లెక్క చేయని తనం. -మిగతా 2లో

19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 22 జనవరి 2025
పేజీలు : 8



# అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు

- రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ
- ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- పంట వేసినా, వేయకున్నా రైతు భరోసా
- భూమిలేని కూలీకి 12,000
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**చురకలు ప్రతినిధి కరీంనగర్, ధర్మపురి, జనవరి 22 :** అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో -మిగతా 2లో







# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

-జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా
-పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ
-ప్రజలెవరు ఆందోళన చెందరాదు
-దరఖాస్తుల సమర్పణ కు చివరి తేదీ అని ఏమీ లేదు
-తప్పుడు సమాచారాలను నమ్మి అపోహలకు గురి కావద్దు
-గ్రామ సభలలో ప్రకటించేది ప్రాథమిక జాబితా మాత్రమే
-అది మంజూరు పత్రం కాదు
-అవన్నీ స్వీకరించిన దరఖాస్తుల వివరాల జాబితానే
-పదిర ప్రజాపాలనలో పాల్గొని గ్రామసభలో ప్రజల అనుమానాలను నివృత్తి చేసిన కలెక్టర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 22 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డులు అర్హులందరికీ అందిస్తామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.ప్రభుత్వం పథకాల అమలుకు ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని ఏమీ లేదన్నారు.తప్పుడు సమాచారంతో ప్రజలు అపోహలకు గురి కావద్దని ,అట్టి వాటిని నమ్మవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో గ్రామ, వార్డ్ సభలను ఈ నెల 21 నుండి 24వరకు ప్రజా పాలన గ్రామ సభల నిర్వహణకుశ్రీకారం చుట్టిందని తెలిపారు. ఎల్లారెడ్డి పేట మండలం పదిరలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ లో ప్రజల అనుమానాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నివృత్తి చేశారు.ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. అర్హులందరికీ ఆయా పథకాలు అమలు చేస్తామని,గ్రామ సభలలో ప్రకటిస్తున్న జాబితా ప్రాథమిక జాబితా మాత్రమే నని అది మంజూరు పత్రం కాద న్నారు.అదిప్రజా పాలన కొరకు స్వీక రించిన దరఖాస్తు దారుల జాబితా మాత్రమేనని స్పష్టం చేశారు.గతంలో దరఖాస్తు చేసుకొని వారు ఎవరున్నా వారి దరఖాస్తులను,అర్జీల ను గ్రామ ప్రత్యేక అధికారులకు ,మండల అభివృద్ధి అధికారులకు సమర్పించాలని కలెక్టర్ కోరారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ బోయిని రామచంద్రం, ఎంపీఓ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి -మిగతా 2లో

## హైదరాబాద్‌లో హెచ్‌సిఎల్ టెక్నాలజీ త్వరలో ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 22 :** ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ హెచ్‌సీఎల్ టెక్నాలజీ లిమిటెడ్ హైదరాబాద్‌లో కొత్త టెక్ సెంటర్‌ను ప్రారంభించనుంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో తెలంగాణ పెవిలియన్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హెచ్‌సీఎల్ టెక్ గ్లోబల్ సీఈవో, ఎండీ సి.విజయకుమార్ తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి. హెచ్‌సీఎల్ కొత్త సెంటర్లో లైఫ్ సైన్సెస్, ఫైనాన్షియల్ సర్వీసెస్ సేవలకు ప్రాధాన్యమిస్తుంది. అత్యాధునిక క్లౌడ్, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సొల్యూషన్‌లను అందిస్తుంది. హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్ సి ఎల్ టెక్ కొత్త క్యాంపస్ ఏర్పాటవుతుంది. ఈ క్యాంపస్ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్-మిగతా 2లో

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

**మొదటి పేజీ తరువాయి....** రాజు , ఏఎంసి డైరెక్టర్ గుళ్ళపల్లి లక్ష్మారెడ్డి, గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు ఎల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల రాజు, కంచర్ల సాయిలు, శ్రీకాంత్ రెడ్డి, మూర్తి వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సారిక , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.బండ లింగంపల్లి లో ఎంపీడీవో సత్తయ్య ఆధ్వర్యంలో బుగ్గ రాజా రాజేశ్వర తండా గ్రామపం చాయతీలో తాసిల్దార్ బోయిని రామచంద్రం ఆధ్వర్యంలో రాచర్ల గొల్లపల్లి లో ఎంపివో జోగం రాజు, డిప్యూటీ ఎమ్మార్వో సత్యనారాయణ ఆధ్వర్యంలో రాగట్లపల్లి, వెంకటాపూర్ గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి,


## స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శనీయం..

### -యువత స్వామి వివేకానంద బాటలో నడవాలి
### -జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 22:** స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శనీయమని, యువత స్వామి వివేకానంద బాటలో నడవాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివేకానంద విగ్రహ ప్రతిష్ఠ చాలా ఆనందదాయకమని, మహానుభావులు విగ్రహాల ఏర్పాటు తో వారిని స్మరించుకోవడం ,వారిని ఆశయాలను స్ఫూర్తిగా యువత పెద్దలు తీసుకుంటారనన్నారు.వివేకానంద ఆశయాలను ప్రతి ఒక్కరూ అమలు చేయాలని ఆకాంక్షించారు.నేటి బాలలే రేపటి పౌరులు అని,వివేకానంద స్వామి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.పుస్తకాలను,ఆన్లైన్ లో మంచి కార్యక్రమాలు తెలుసుకొని వాటిని అనుసరించాలని,మన దేశ సంస్కృతి సాంప్రదాయాలు నలువైపులా చాటి చెప్పాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మన్,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,డివైఎస్ఓ రవిబాబు, డిఈనాగేశ్వర్,కౌన్సిలర్లు జుంబర్తి రాజ్ కుమార్,గుర్రం రాము,దాసరి లావణ్య, పద్మావతి పవన్,బొడ్ల జగదీష్,నాయకు చెట్పల్లి సుధాకర్,కొమురవెల్లి లక్ష్మి నారాయణ,స్వామి వివేకానంద సమితి సెక్రటరీ మ్యన మహేష్,టివి సూర్యం,నరేందర్ రావు,రామకృష్ణ, ఎసీఎస్ రాజు,సుధాకర్ రావు,గంగారాం,కత్రోజ్ గిరి,శరత్ రావు,రంగు మహేష్,రామకృష్ణ రెడ్డి,పోతునుక మహేష్, ఏనుగంటి రవి,క్రాంతి, చిట్ల మనోహర్, జంగిలీ శశి, సంకే మహేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం కు ఆత్మీయ సన్మానం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 22.:** ధర్మపురి నియోజకవర్గం జైన గ్రామంలోబుధవారం ప్రజా పాల న గ్రామ సభలో పాల్గొనడానికి వచ్చినరాష్ట్రరవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ ను వెల్గటూర్ మాజీ సింగల్ విండో చైర్మన్, కేడీసీసీ డైరెక్టర్ పొనుగోటి రామ్మోహన్ రావు మర్యాద పూర్వకంగా కలిసి చేనేత వస్త్రం తో ఆత్మీయ సన్మాణం చేశారు. పలువురు ధర్మపురి మాజీ ప్రజా ప్రాతినిదులు,నాయకులుమంత్రి పొన్నంకు పుష్పగుచ్ఛంఅందించి స్వాగతం పలికారు.

# అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ ప్రభుత్వ పథకాలు

**మొదటి పేజీ తరువాయి...**నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం గ్రామసభ జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమం దికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి చేస్తామని అన్నారు.గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని అన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు.2014లో 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40,000 మందికి మాత్రమే రేషన్ కార్డు ఇచ్చారని తెలిపారు.ప్రస్తుతం ఈ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు.అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆదనంగా ఇస్తామని తెలిపారు.సాగు చేసేందుకు యోగ్యంగా ఉన్న ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12000 రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. పంట వేసినా వేయకున్నా వ్యవసాయానికి ముఖ్యంగా ఉంటే రైతు భరోసా అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి 12,000 అందజేస్తున్నామని అన్నారు. ఈ స్థాయిలో ఇన్ని ప్రభుత్వ పథకాలు ఒకేసారి అమలు చేయడం చరిత్రలో ఎక్కడా లేదని తెలిపారు.మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు ఫారం సరిగ్గా నింపకపోవడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామసభ పూర్తయిన తర్వాత కూడా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వవచ్చని అన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

# కలెక్టర్‌కే మైక్ కట్...!

**మొదటి పేజీ తరువాయి....** వెరసి అపవాదు మూటగట్టుకుంటున్నారు. కోరుట్లకు వచ్చిన ఏ మున్సిపల్ కమిషనర్ కూడా తమ పరిధిలో పనిచేసుకుంటూ ఇలా వచ్చి అలా వెళ్లినవారే. కానీ ప్రస్తుత ఇన్‌ఛార్జ్ కమిషనర్ తీరు మాత్రం వారందరికీ భిన్నంగా ఉంది. అందుకే వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నారనే టాక్ బహిరంగ విషయమే. అదే కోవలో మరో వివాదంలో చిక్కుకున్నారు మున్సిపల్ కమిషనర్. జిల్లా స్థాయి అధికారులు పర్యటించినపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారనేది ప్రధాన ఆరోపణ. కోరుట్లలో మంగళవారం జరిగిన ప్రజాపాలన వార్డు సభలో పాల్గొనడానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. అయితే తీరా కలెక్టర్ మాట్లాడే సమయానికి మైక్ మూగబోయింది. అయితే పక్కనే ఉన్న మున్సిపల్ కమిషనర్ ఏ మాత్రం చలించకుండా... అలాగే నిల్చుండిపోయారు. కలెక్టర్ పర్యటిస్తున్నారంటే ఒకటికి పదిసార్లు ఆలోచించి పటిష్టమైన ఏర్పాట్లు చేసి పర్యవేక్షించాల్సిన మున్సిపల్ కమిషనర్ చాలా లైట్ తీసుకున్నారనే ఆరోపణలు గుప్పుమన్నాయి. ఏదైనా కార్యక్రమం జరుగుతున్నప్పుడు జిల్లా స్థాయి అధికారులు వస్తున్నారంటే స్థానిక మున్సిపల్ అధికార యంత్రాంగం అప్రమత్తం కావాల్సి ఉంటుంది. అన్నీ ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి పర్యవేక్షించాల్సి ఉంటుంది. అయితే కలెక్టర్ హాజరయ్యే కార్యక్రమంలో డబ్బా మైక్ పెట్టడమేంటనేది చర్చానీయాంశంగా మారింది. ప్రజోపయోగకరమైన కార్యక్రమాలు ఏర్పాటు చేసినపుడు ప్రజలకు వినిపించేలా పెద్ద పెద్ద స్పీకర్ బాక్సులు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. కానీ ఏదో డబ్బా మైక్ పెట్టించి కమిషనర్ చేతులు దులుపుకున్నారనే చర్చ జరుగుతోంది. ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాల ఏర్పాట్లకు సంబంధించి ఖర్చులు తడిసిమోపెడవుతాయి. వాటన్నింటికీ కూడా మున్సిపల్ అధికారులు బిల్లులు చెల్లిస్తుంటారు. అయితే కలెక్టర్ పాల్గొన్న ప్రజాహిత కార్యక్రమంలో డబ్బా మైక్ పెట్టి... భారీగా బిల్లులు పొందడానికి కక్కుర్తి పడ్డారా అనే కోణంలో కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఎవరొస్తే నాకేంటి అనే ధోరణిలో ప్రవర్తించారా అనే అనుమానాలు కొకొల్లలు. మొన్నటికి మొన్న కమిషనర్ నిర్వాకం వివాదస్పదంగా తయారైంది. ఒక సాధారణ మామూలు రిపోర్టర్‌తో (టీవీ ఛానల్ స్ట్రింగర్) చెట్టాపట్టాలేసుకుని తిరగడం పెద్ద వార్తగా మారింది. అతడి పుట్టినరోజుకు హాజరై... మందు బాటిల్ చేతబట్టుకుని హల్‌చల్ చేయడమే గాకుండా ఆ ఫోటోలను... ఒక వీడియోను అఫిషియల్ మొబైల్ నెంబర్ వాట్సాప్ స్టేటస్ గా పెట్టుకోవడం తీవ్ర దుమారం రేపింది. అయితే ఇలాంటి పనులు తెలిసే చేస్తున్నారా... లేదంటే తెలియనితనంతో ఇలా ప్రవర్తిస్తున్నారా అనేది ఇప్పుడు కోరుట్లలో హాట్ టాపిక్. అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలకడం... తద్వారా తాను లబ్ధి పొందడం... ఇలాంటివి కూడా పబ్లిక్‌లో చర్చానీయాంశంగా మారడం ఆయన పనితీరుకు నిదర్శనం. అంతేకాదు తన వెనుక అతీత శక్తులు ఉన్నట్లు వీర్రవీగుతారనే టాక్ నడుస్తోంది. తనను ఎవరూ ఏమి చేయలేరని సన్నిహితులతో గొప్పలు చెప్పుకుంటారట. ఇలా ఒకటి కాదు రెండు కాదు... బోలెడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నారు కమిషనర్. అదలావుంటే ఇవన్నీ నిశితంగా గమనిస్తున్న జిల్లా అధికారులు చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం.

# హైదరాబాద్‌లో హెచ్‌సిఎల్ టెక్నాలజీ త్వరలో ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి....** కౌన్సిల్ నుండి గోల్డ్ సర్టిఫికేషన్ కూడా అందుకుంది. ఈ కొత్త సెంటర్ ఏర్పాటుతో దాదాపు 5,000 మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు లభించనున్నాయి. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో పాటు, ఐటీలో ప్రతిభా వంతులైన నిపుణులతో ఇప్పటికే హెచ్‌సీఎల్ గ్లోబల్ నెట్ వర్క్ సెంటర్‌గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ కొత్త సెంటర్ మరింత అత్యాధునిక సామర్థ్యాన్ని అందుబాటులోకి తెస్తుందని హెచ్‌సీఎల్ టెక్ సీఈవో విజయకుమార్ అభిప్రాయపడ్డారు. వచ్చే నెలలో ఈ కొత్త సెంటర్ ప్రారంభించాలని ముఖ్యమంత్రి గారిని, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని ఆహ్వానించారు. రాష్ట్రంలో హెచ్‌సీఎల్ టెక్ సేవల విస్తరణ చేపట్టడాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. ప్రపంచంలో ఐటీ హబ్ గా హైదరాబాద్ తన స్థానాన్ని మరోసారి పదిలం చేసుకుందని అన్నారు. స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు హైదరాబాద్‌లోని టెక్నాలజీ, ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. ఐటీ పరిశ్రమను ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాలకు కూడా విస్తరించాలని, అందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారాన్ని అందిస్తామని ప్రతినిధులకు తెలిపారు.

## జర్నలిస్ట్ విలువలను కాపాడుతున్న యూనియన్



**భద్రాద్రి కొత్త గూడెం..:** జర్నలిస్టు విలువలను కాపాడు తున్న యూనియన్ గా టీయూడబ్ల్యూజే ఐజేయు మరింత ముందుకు సాగాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో టియుడబ్ల్యూజే ఐజేయు డైరీ ని ఆవిష్కరించారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టి యు డబ్ల్యూ జే ఐజేయు యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. జర్నలిస్టు విలువలను కాపాడేందుకు మరింత చైతన్యవంతమైన కార్యక్రమాలను సామాజిక బాధ్యతగా నిర్వహిస్తున్న టియుడబ్ల్యూజే ఐజేయు బృందాన్ని అభినందించారు. జిల్లాలోని జర్నలిస్టులకు సంబంధించి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎర్ర ఈశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏర్పుల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బి శంకర్, దశరథ రజువా పాల్గొన్నారు.

# ఎన్ని సార్లు దరఖాస్తులు తీసుకుంటారు...?



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (22):** ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు రెండో రోజు బుధవారం గందరగోళంగా జరిగాయి. ఎన్ని సార్లు దరఖాస్తు తీసుకుంటారని కొందరు,ఆత్మీయ భరోసా జాబితాలో తమ పేర్లు ఎందుకు రాలేదని మరికొందరు ఇలా అడుగడుగున అధికారులకు ప్రజల నుంచి నిలదీతలు తప్పడం లేదు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలో ఇబ్రహింపట్నం తహశీల్దార్ ప్రసాద్ అధ్యక్షత న గ్రామ సభ జరిగింది. కాగ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధి కోసం ఒక్కసారిగా ప్రజలు,భారతీయ జనతా పార్టి మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి గర్జించేంత పనిచేశారు. గత ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏం చేశారు. మళ్లీ, మళ్లీ ఇలా ఎన్ని సార్లు దరఖాస్తులు తీసుకుంటారని అధికారులను ప్రశ్నించారు. పలువురు గత ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తు రసీదులను చూపుతూ గ్రామ సభకు వచ్చిన అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నడుచుకోవడం తప్ప తామేమి చేయలేమని అధికారులు చెప్తున్నారు. ఇదిలా ఉండగా అధికార పార్టీ నాయకులు గ్రామ సభలకు వెళ్లకుండా మొహం చాటేస్తున్నారు. గ్రామసభలకు వెళ్తే గతంలో ఇచ్చిన దరఖాస్తుల మాటేమిటి, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా జాబితాలో తమ పేర్లు ఎందుకు లేవని నిలదీస్తారనే భావన అధికార నేతలను కలవరపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న గ్రామ సభలలో భాగంగా పలు గ్రామాల్లో జరిగిన సభలకు అధికార పార్టీ ముఖ్యనేతలు హాజరుకాకపోవడం అందుకు నిదర్శనంగా చెప్పొచ్చు.దాదాపు గంట పాటు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకోంది.

**మూడు గ్రామాలల్లో గ్రామ సభలు:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ ,మూలరాంపూర్, కేశాపూర్ గ్రామాలలో బుధవారం ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం తహశీల్దార్ ప్రసాద్, ఇబ్రహింపట్నం ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్ ల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు రేషన్ కార్డుల ముసాయిదా జాబితాను ప్రదర్శించి లబ్ధిదారుల నుండి దరఖాస్తులను ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వయాగ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఏడు గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు



లబ్దిదారుల ఎంపికలో పార దర్శకత లేక ఆందోళనలు. చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 22.జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలో బుధ వారం శానబండ, తాళ్ళాకొత్త పేట, గుల్లకోట,పాతగూడూర్, సూరారం,కోటిలింగాల,పాశిగాం గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలుకోసం ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఇందిర మ్మఆత్మీయభరోసా,రైతుభరోసా రేషన్ కార్డులు, ఇందిరమ్మఇండ్ల కు సంబంధించిననాలుగుపథకా లకు సంబంధించి ఎంపికైన లబ్ధి దారుల వివరములు గ్రామ సభ లో అధికారులుచదివివినిపించ గా,అందులో పేర్లు లేని కొందరు అధికారులనునిలదీశారు.అర్హులై ఉండి పేర్లు రానివారి నుండి తిరిగి దరఖాస్తులను స్వీకరించా రు.ప్రభుత్వం ఆగమేగాల మీద సర్వేచేసి లబ్ధిదారుల జాబితా తయారు చేయడం,అట్టిజాబితా లో అర్హులైన కొంతమంది పేర్లు లేకపోవడంతోగ్రామసభల్లోకొంత గందరగోళం ఏర్పడుతుంది.లబ్ది దారుల ఎంపిక సర్వే పారదర్శ కంగా జరగక పోవడంతో గ్రామ సభల్లో ప్రజల తిరుగుబాటుకు దారితీస్తున్నట్లు తెలుస్తుంది.ఒక ప్రక్క పథకాల అమలుకు ధరఖా స్తు చేసుకునే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందనిప్రజాప్రతినిధు లు,అధికారులు, అర్హులందరికి పథకాలు అందిస్తామని చెబుతు న్నప్పటికి తర్వాతవస్తాయోలేదో నన్నసందేహంతోప్రజలు గ్రామ సభల్లో ఆందోళనకు దిగుతున్నా రు. ప్రజలు తిరగబడడం,అధికా రులు నచ్చజెప్పడంతో రెండవ రోజు ప్రజాపాలన గ్రామ సభలు ముగిసాయి. ఈ కార్యక్రమాల్లో మండలప్రత్యేకఅధికారి జైసింగ్ వివిధ గ్రామాల ప్రత్యేక అధికారు లు,పంచాయతీ కార్యదర్శులు , ప్రజలు పాల్గొన్నారు.

## 6వ వార్డు ఏకిన్ పూర్‌లో ప్రజాపాలన, వార్డు సభ కార్యక్రమం



**చురకలు ప్రతినిధి, కోరుట్ల జనవరి 22 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో బుదవారం 6వ వార్డు ఏకిన్ పూర్ లోని గ్రామపంచాయితీ ఆవర ణలో వార్డు సభ కార్య క్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాల కోసం అర్హులైన వారి నుండి అప్లికేషన్ ఫారంలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటిఓ, మున్సిపల్ డివై ఈఈ సురేష్, మున్సిపల్ వార్డు ఇంచార్జ్ మహేష్, వార్డు కౌన్సిలర్ బద్ది సుజాత మురళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, మ్యాదరి లక్ష్మన్, బన్న రాజేష్, జాగీలం భాస్కర్, అలాగే మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కల్లెం శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నూతుల శంకర్ రెడ్డి, మ్యాదరి రాజేశం, ఇల్లేందుల శ్రీధర్, మ్యాదరి గణేష్, అలాగే కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో వార్డుసభల నిర్వహణ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 22 :** మెట్ పల్లి పట్ట ణంలోని 1,4,7,10,13,17, 19,22వ వార్డుల్లో బుధ వారం వార్డుసభలను నిర్వ హించారు. ఈ సందర్భం గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుభరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్కార్డుల జారీకి లబ్దిదారుల ఎంపికకు ఆర్జీదారుల నుండి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ వార్డుసభల్లో మున్సిపల్ చైర్పర్సన్ రానవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినిపెల్లి చంద్రశేఖర్రావు, కమిషనర్ టి.మోహన్, ప్రత్యేకఅధికారి బి. నారాయణ, వార్డు కౌన్సిలర్లు, క్లస్టర్ అధికారులు, వార్డు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## అర్వింద్ ధర్మపురి కార్పస్ ఫండ్ ద్వారా బూత్ స్థాయి కార్యకర్తలకు 1.40 చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జనవరి (22):** భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం నిజామాబాద్ లోని ఆయన కార్యాలయంలో అర్వింద్ ధర్మపురి బూత్ స్థాయి కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని 6 మంది బూత్ స్థాయి కార్యకర్తలకు 1.40 ఒక లక్ష నలభై వేల రూపాయల లక్షల చెక్కులను మండలాల అధ్యక్షులు బాయి లింగారెడ్డి మండలం నాయకులు ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ చనిపోయిన, వివాహమైన, నూతన గృహప్రవేశం, హాస్పిటల్ బిల్లులు తదితర కేసులకు ఫౌండేషన్ ద్వారా కార్యకర్తలకు తగిన సహాయం చేస్తానన్నారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు ఎంపీ అరవింద్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బైన మహేష్, మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, శక్తి కేంద్ర ఇంచార్జ్ లు ముద్ద నరేష్,దగుల్ల అశోక్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు గంగుల మనోజ్, బూత్ అధ్యక్షులు బైన మల్లేష్, నాయకులు కల్లెడ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన ఉదయం ఫౌండేషన్



**చురకలు విలేకరి. బీర్ పూర్ జనవరి 22:** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన ఆరే సాగర్ 45సం,, గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఇతనికి భార్య ఇద్దరు కుమారులు,పెద్ద కుమారుడు కూలి పని చేస్తూ తాత్కాలికంగా వైద్య ఖర్చులకు బరిస్తూ. ప్రస్తుతానికి చేతిలో చిల్లి గవ్వలేక ఇబ్బందిపడుతూన్నా సాగర్ కి గ్రామ యువ చైతన్య యూత్. మీ ఆపదలో మేమున్నాం అంటున్నారు. యువకుల. ఇలా బీర్ పూర్ లో అనేక ఆర్థిక పరిస్థితిలో ఉన్నవారిని తమ వంతు సహాయం చేస్తున్నారు. యువ చైతన్య యూత్ ద్వారా ఉదయం ఫౌండేషన్ను సంప్రదించగా. 25 కిలోల బియ్యంతో పాటు 15 రకాల నిత్యవసర వస్తువులు మరియు వెయ్యి రూపాయల. నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచతి నరేష్, దొంతి మధు, మహమ్మద్ అస్లాం, పంచతి బాలరాజ్, పంచతి రాజేందర్, పంచతీ రాజశేఖర్, చిర్నేని సుభాష్, చీర్నేని శ్రీనివాస్, చీపిరిశెట్టి మహేష్, సైండ్ల మహేష్, దోమకొండ మహేష్,పులి సతీష్ లు పాల్గొన్నారు.

## పైడిపల్లిలో పశువైద్య శిభిరం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 22:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామంలో బుధవారం మండల పశు వైద్యా ధికారిని పి, శ్రీప్రియ ఆధ్వర్యం లో పశువైద్య శిభిరం నిర్వహిం చారు. 77 ఆవులు,59 గేదెలకు గర్భకోశ,చూడిపరీక్షలుచేయడం జరిగిందని,లేగ దూడలకునట్టల నివారణ మందు ఇవ్వడం జరిగి నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లోడాక్టర్ మనోజ్ కుమార్, వైద్య సిబ్బంది మధు, మోహన్ రావ్, నాగరాజు, రామ్ కుమార్, నారా యణ, చంద్రయ్య,పాడి రైతులు గంగుల నగేష్,గాలి హరీష్,సంగ సత్తయ్య, రాజమల్లు,లచ్చయ్య చందు ,పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఓసీ అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 22:** జగిత్యాల రూరల్ మండలం సంఘం పల్లి గ్రామానికి చెందిన ముక్కెర రాజ్ కుమార్ బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక పరిస్థితి లేక ఇబ్బంది పడుతూ ఉండగా స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ సీఎం సహాయనిధి ద్వారా రూ 2 లక్షల 50 వేల విలువగల ఎల్‌ఓసిని మంజూరు చేయించి బుధవారం రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు బాల ముకుందం, మాజీసర్పంచులు మల్లయ్య, అంజన్న,గొడిసెల గంగాధర్, రాజేశ్వర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ నారాయణ రెడ్డి, నాయకులు తదితరులున్నారు.

## యువతేజం జాతీయ పురస్కారం అందుకున్న రవళి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జనవరి 22:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట కు చెందిన యువ రచయిత్రి బావం డ్లపల్లి రవళి శ్రీ శ్రీకళావేదిక,తెలు గు అసోసియేషన్ అఫ్ నేషనల్ ఆకాడమీ బుక్ అఫ్ రికార్డ్స్,వర ల్డ్ రైటర్స్ ఫోరం,పోయట్రీఆకాడ మీ ద్వారా యువతేజంజాతీయ ప్రతిభాపురస్కారాన్ని విజయవాడ లోజరిగిన ఓ కార్యక్రమంలో అందుకుంది. గ్రామీన ప్రాంతాని కి చెందిన రవళి తన తెలుగు సాహిత్య రచనల్లో అంచలంచ లుగా ఎదుగుతూ ప్రతిభను చాటడం తో ఆమె కుటుంభీ కులు, సన్నిహితులు,పలువురు అభినందనలు తెలిపారు.

## తాతలు కుటుంబాలకు మార్గదర్శకులు



**జగిత్యాల జనవరి 22:** తాతలు కుటుంబాలకు, సమా జానికి మార్గదర్శకులని తెలం గాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్య దర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో తాతల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు తాతలను జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ చేతుల మీదుగా మనుమలు సన్మానిం చారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మనుమలు, మనుమ రాళ్లకు వారి లక్ష్య సాధనలో తల్లిదండ్రులకు సలహాలు ఇచ్చుట లో తాతలు అండగా ఉంటారని అన్నారు.పొలండ్ దేశంలో ప్రారంభమైన తాతల దినోత్సవం ప్రస్తుతం అన్ని దేశాల్లో కొనసాగుతొందని వివరించారు.సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపా ధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, సత్యనారాయణ ,సంయుక్త కార్యద ర్శులు దిండిగాల విఠల్,జి.రాజ్ గోపాల్ చారి, కరుణ,ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసు ఫ్, నారాయణ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో యువజన వారోత్సవాలు




**చురకలు విలేకరి, ధర్మపురి జనవరి 22:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని మగ్గిడి ఆదర్శ పాఠశాల లో బుధవారం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జాతీ య యువజన వారోత్స వాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా అవేర్నెస్ డే లో భాగంగా వివేకానంద జీవిత చరిత్ర పై వారు చేసిన సూక్తులపై యువత పట్ల చూపిన విజేతను , యువత మంచి దారిలో నడవాలని వారి సంకల్పం పై యువత మేలుకో దేశాన్ని ఏలుకో అనే విధంగా యువత తయారు కావాలనే వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అంతకుముందు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మహేష్ వివేకానందుని చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్,యువజన వాలంటరీ మారం గణేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎ అధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 22:** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఐఎంఎ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అసోసియేషన్ రెండో సారి అధ్యక్షుడిగా డాక్టర్ గంగ సాగర్ ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ కార్యాలయంలో నాయకులు డా. గంగాసాగర్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మెన శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, నర్సింగారావు, జాప నారాయణ, సదానందం, ప్రతాప్, జావీద్, గట్టయ్య, సత్యనారాయణ, రాజు, చిన్నయ్య, బండి నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చురకలు విలే కరి, ధర్మపురి, జనవరి 22** : ధర్మపురి మండలం ఆరెపల్లి బిఆర్ఎస్ నాయకులు రేగొండ మహేష్ తండ్రి రేగొండ బాలరాజు ఇటీవల మరణించగా బుధ వారం ధర్మపురి బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో వ్యవసాయ శాఖ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్, నాయకులు స్థంభంకాడి మహేష్,సంగి శ్రీనివాస్, చిపిరిశెట్టి రాజన్న తదితరులున్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 22:** అయోధ్యలో బాల రాముని విగ్రహాన్ని ప్రతిష్టించి ఏడాది పూర్తవ్వగా బుధవారం మెట్ పల్లి పట్టణంలోని గణపతి హనుమాన్ సమీపంలో రామ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టడి విజయ్ భక్తుడు తన స్వంత ఖర్చులుతో ప్రసాద వితరణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అయోధ్య రాముడికి సంవత్సర కాలం పూర్తవడం భక్తులందరికీ సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పవార్ తుకరాం,దేవరశెట్టి అరుణ్ కుమార్,కంభంపాటి భాస్కర్,ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజ్, రాజేష్, వంశీ భక్తులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయాలి

### -జిల్లా కలెక్టర్‌ను కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జనవరి 22:** అర్హులందరికీ రేషన్‌కార్డులు జారీ చేయాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ బుధవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ను కలిసి వివతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడుతూ రైతులకు ఏలాంటి ఆంక్షలు లేకుండా పెట్టుబడి సాయం అందించాలని, ఇళ్లు లేని ప్రతి పేదవారికి గృహనిర్మాణ పథకం అమలు చేయాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని భూమి లేని ప్రతి ఒక్కరికి, ఎకరం ఉన్న రైతులకు అమలు చేయాలన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా జరగలేదని, రుణమాఫీ కాని రైతులను గుర్తించి పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని కోరారు.

## వార్డుసభలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత.



**చురకలు విలేకరి, కోరుట్ల, జనవరి 22 :** వార్డుసభలను ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత అన్నారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని 13. 29వ వార్డుల్లో వార్డుసభలను నిర్వహించగా అదనపు కలెక్టర్ బిఎస్. లత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్దిదారుల ఎంపికకు వార్డు, గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు. లిస్టుల్లో పేర్లు రాని వారు ఆందోళన పడవద్దని, మళ్లీ వార్డు, గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్రెడ్డి, తహసీల్దార్ ఇట్యాల కిషన్, క్లస్టర్ అధికారులు, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జనవరి 22:** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్తల కృషి చేయాలని, బిఆర్ఎస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకవచ్చే వరకు అందరు కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు ఆనందావు, నాయకులు కమలాకర్ రావు, గంగారెడ్డి, వేణు, శరత్, సృజన్, మురళీ, ప్రభు, ప్రశాంత్, సింధూ, ప్రియ, గౌతమి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సైకిళ్లు, కుట్టుమిషన్ల పంపిణీ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జనవరి 22 :** కరీంనగర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇందుర్తి పాఠశాలలోని పేద విద్యార్థులకు సైకిళ్లను, పలువురు మహిళలకు కుట్టు మిషన్ లను బుధవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదుగురు విద్యార్థినీలకు సైకిళ్లను, అలాగే పది మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు గోరిట్యాల వెంకట కిషన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ గవర్నర్ డీకే ఆనంద్ , రాజిరెడ్డి ,చిట్టి రామారావు మాజీ కార్పొరేటర్, జి ఆనంద్ కుమార్, పి .తిరుపతి ,ఆలీఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఇందుర్తి పాఠశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సైకిళ్లను అందించిన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు పాఠశాల ఉపాధ్యాయులు బి. ఓదెల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-నగరంలోని 54 మరియు 60 డివిజన్ల వార్డు సభల్లో పాల్గొన్న సుడా చైర్మన్**
**బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లు ఒక్క ఇల్లు ఇవ్వలే,ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలే**
**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 22 :** నగరంలోని 54 మరియు 60 డివిజన్లలో ప్రజా పాలన డివిజన్ సభల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సభల్లో స్వయంగా సుడా చైర్మన్ లబ్ది దారుల నుండి దరఖాస్తులు తీసుకొని వారి యొక్క అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులం దరికి ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అధికారులు ప్రకటించిన లిస్టులో పేరు లేకపోతే రానట్టు కాదని మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న గాని వార్డు అధికారికి గాని మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాగాని మళ్లీ పరిశీలించి అర్హులందరికీ ఇవ్వడం జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ఏముఖం పెట్టుకొని పని చేసే ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ ప్రభుత్వం ఆదుకుంటుం దని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్ర మాలలో టిపిఎస్ తేజస్విని,వార్డు అధి కారులు మోసిన్,శ్రీనివాస్,ఎండి తాజ్, కార్పొరేటర్లు ఇర్ఫాన్ తహర్,వాల రమణారావు,కలిమొద్దిన్,పెద్దిగారి తిరు పతి,అహ్మద్అలీ,రాజ్ కుమార్,ఆరిఫ్, కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషికి కూడు గుడ్డ గూడు ఎలానో మూడో నేత్రం చదువు

**-ఇటుక బట్టీల వద్ద పాఠశాలను ప్రారంభించిన ఎంఇవో**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 22 :** ప్రతి నిషికి కూడు గుడ్డ గూడు ఎలానో ప్రతి మనిషికి మూడో నేత్రం విజ్ఞాన నేత్రం చదువు అని ఎంఈఓ గాలి పెల్లి కృష్ణహారి , బొప్పాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలు మధు మాలతిలు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి పరిసర ప్రాంతంలో ఏ ఎన్ బి ఇటుక బట్టి వర్క్ సైట్ దగ్గర ఒరిస్సా కార్మికుల పిల్లల కోసం పాఠశాలను ప్రారంభించినట్లు ఎల్లారెడ్డిపేట ఎంఈఓ గాలి పెల్లి కృష్ణ హారి తెలిపారు.ప్రతి సంవత్సరం ఒరిస్సా నుంచి ఇటుక బట్టీలలో పనిచేయుటకు ఇక్కడకు కార్మికులు వస్తూ ఉంటారు వారి పిల్ల ల విద్యా భవిష్యత్తు దూరం కాకూడదని ఉద్దేశంతో బట్టీల యజమాన్యాన్ని ఒప్పించి వర్క్ సైట్ వద్ద పాఠశాలలను ప్రారంభించామని ఎంఇవో కృష్ణ హారి తెలిపారు.ఈ పాఠశాలలో 17 మంది విద్యార్థులకు బుధవారం బోధన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయురాలు మధు మాలతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు బుక్కులను పెన్సిల్లను అందజే శారు.ఈ సందర్భంగా మధు మాలతి మాట్లాడు తూ ప్రతి భారతీయుడికి కూడు గుడ్డ గూడు ఎలానో ప్రతి మనిషికి మూడో నేత్రం విజ్ఞాన నేత్రం చదువు అట్టి చదువు దూరం కాకూడదని పని వద్దని పాఠశాలను నెలకొల్పుటకు కృషి చేశాం వారికి విద్యాబుద్ధులతో పాటు శుభ్రత పరిశుభ్రతను నేర్పించడం జరుగుతుందని అన్నారు మే నెల 28 వరకు పిల్లలకు విద్యను బోధించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఆర్పి లావణ్య చంద్రయ్య ఉపేందర్ గౌడ్ లో ఇటిక బట్టిలా యజమాన్యం రాజశేఖర్ బాబు విద్యా వాలంటరీ లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కుంభమేళాలో పాల్గొన్న గుండారం వాసులు



**చురకలు ప్రతినిధి,కమాన్ పూర్ జనవరి 22 :**

కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామానికి చెందిన ఉత్తర ప్రదేశ్ లోని కుంభమేళాలో పాల్గొన్నారు. ఇందులో గుండారం గ్రామానికి చెందిన దండే సదయ్య, ఆ రిష ఎల్లయ్య, గాదె మల్లేష్, వడ్లకొండ శ్రీనివాస్ లు గత వారం రోజుల క్రితం వీరు గుండారం గ్రామం నుండి బయలుదేరి వెళ్లారు. ముందుగా అయోధ్యలో రామున్ని దర్శించుకుని అనంతరం నైమి శరణ్యం వెళ్లి అక్కడ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. మరుసటి రోజు వారణాసి (కాశి) విశ్వేశ్వరుని దర్శించుకున్నారు. అలాగే ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ గల గంగా యమునా సరస్వతి జరుగుతున్న కుంభమేళాలో పాల్గొని పుణ్యా స్నానాలను ఆచరించారు. కుంభమేళాలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమిటీ నియామకం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 22 :** జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారి ఆదేశాల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పరుశురాం గారి ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరుగుతుంది. వీర్నపల్లి మండల అధ్యక్షుడుగా పరమల్ల మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షులుగా శీర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగ సముద్రాల సంతోష్, నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ్ కుమార్, అర్బన్ మండల కార్యదర్శి సామల రమేష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వం పథకాలు అందేనా



**చురకలు విలేఖరి వీణవంక జనవరి 22 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారెంటీలో భాగంగా ఈనెల 26న అమలు చేయనున్న నాలుగు పథకాలు అమలు నేపథ్యంలో గ్రామసభలు నిర్వహిస్తుంది. బుధవారం మండల కేంద్రంలో పాటు పలు గ్రామాలలో గ్రామ సభ నిర్వహించగా లబ్ధిదారుల లిస్టును అధికారులు చదివి వినిపించగా అసలైన లబ్ధిదారులు కాకుండా అనర్హులు ప్రభుత్వ పథకాలు అందే విధంగా ఉందని అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇల్లు తో పాటు తదితర పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వ విఫలమైందని ఉన్నవారికి పథకాలు లభిస్తున్నాయని అర్హులైన వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ.. రానివారు. అప్లికేషన్ పెట్టుకోవాలని లబ్ధిదారులు సూచించగా అప్లికేషన్లను పై అధికారులకు పంపించడం జరుగుతుందని అసలైన లబ్ధిదారులకు పథకాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కొమురయ్య, డిప్యూటీ తాసిల్దార్ నిజాముద్దీన్, ఏఈఓ రాకేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి తదితరున్నారు.

## మేధావులు సమాజ హితం కోసం కృషి చేయాలి

**- డాక్టర్ భగీరథ్ గుండె వైద్య నిపుణులు**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ జనవరి 22 :** హన్మకొండ జిల్లా కేంద్రంలో సామాజిక న్యాయ వేదిక క్యాలండర్ ను గుండె వైద్య నిపుణులు డాక్టర్ భగీరథ్ ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ భగీరథ్ మాట్లాడుతూ దేశ రక్షణ ప్రజా హితానికి సంబందించిన నిర్ణయాలు చట్ట సభలలో జరుగుతాయి మేధావులు ప్రజలు తమ ఓటు అనే ఆయుధం ద్వారా నిజాయితీ గల వ్యక్తులను ఎంచుకొని ఓటుకు నోటు ను తీసుకోకుండా స్వచ్ఛందం గా.ఓటువేసి గెలిపించు కోవాలి నీతి లేని వ్యక్తులు ఎంతటి సంపద కలిగిన వారైనా కుల మతాలను చూసి చట్ట సభలలోకి పంపొద్దు అవినీతిపరులు చట్ట సభలకు వెళితే దేశ ప్రజల శ్రమను పీడించి దోచుకోవడమే జరుగుతుందని భావించాలి ఉపాద్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేసే ఓటుతో నిజాయితీ పరులే గెలువాలని గుండె వైద్య నిపుణులు డాక్టర్ భగీరథ్ అభిప్రాయంవ్యక్తం చేశారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్ వన్

**-పేదలందరికీ కాంగ్రెస్ సర్కార్లో న్యాయం జరుగుతుంది**
**-అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేస్తాం**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 22 :** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామంలో మరియు పెద్దపల్లి పట్టణంలోని 10, 22, 34 వార్డుల్లో బుధవారం సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక సభల్లో ముఖ్య అతిథిగా గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలో నెంబర్ వన్ గా నిలుస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన జనవరి 26 నుండి అమలు చేసే రైతుభరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 80 శాతం మంది ప్రజలకు కల్పిస్తున్నామని అన్నారు. బీ.ఆర్.ఎస్ పది సంవత్సరాల పాలనలో ఎవరికి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రేషన్ కార్డులు రాక ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వైయస్ రాజ శేఖర్ రెడ్డి రేషన్ కార్డులు ఇచ్చారని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్ళీ రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి స్థలం ఉంటే రూ. 5 లక్షలు ఇందిరమ్మ ఇండ్ల కోసం మంజూరు చేస్తామని అన్నారు. నియోజకవర్గానికి ప్రతి సంవత్సరానికి 3500 ఇండ్లు మంజూరు కావడం జరుగుతుందని, నాలుగు సంవత్సరాలుగా దశలవారీగా ఇండ్లు లేని వారందరికీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఈ నాలుగు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఎంపిక చేయడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలందరూ ఉపాధి హామీలో సంవత్సరానికి 20 రోజుల పని దినాలు చేసి ఉంటే వారికి ప్రభుత్వం ఆరు నెలకు రూ. 6000 చొప్పున ఏడాదికి రూ. 12000 ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉండి రాష్ట్రంలో ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పు భారాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మీద ఎలాంటి పన్ను వేయకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాడని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో, రైతు భరోసా లాంటి పథకాలను అమలు పరుస్తూ ఉంటే కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని వాళ్ల హయంలో ఎంత మంది ప్రజలకు లబ్ధి చేకూర్చారని, ఎంత మంది ప్రజలకు రేషన్ కార్డులు అందించారని విమర్శించారు. పలు రకాలుగా పెద్దపల్లిని దోచుకున్న కొంతమంది ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విమర్శలు చేస్తుంటే నవ్వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఆర్డీఓ గంగయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటేష్, ఎంపీడీఓ శ్రీనివాస్, తహసిల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, పెద్దపల్లి విండో చైర్మన్ నర్సింహ రెడ్డి, కౌన్సిలరులు నూగిల్ల మల్లయ్య, ఉప్పు స్వరూప రాజు, నూర్జహాన్, భూతగడ్డ సంపత్, అమరేష్, శ్రీమాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మరియు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలికిన వెలిచాల



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 22 :** కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లోని హెలిప్యాడ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. మంత్రులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన గ్రామసభకు మంత్రులతోపాటు రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను ఏకకాలంలో అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం ఏ రాష్ట్రంలోనూ జరగలేదని తెలిపారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. దీంతోపాటు రైతులకు ఏటా 12 వేల రూపాయలను రైతు భరోసా కింద అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెలిచాల రాజేందర్ రావ్ సూచించారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

# మహిళల రక్షణ కోసమే షీ టీం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 22 :** మహిళల రక్షణ కోసమే షీ టీం లు పనిచేస్తున్నాయని ఇన్చార్జిలు ఏఎస్ఐ మల్లన్న స్నేహలత లు అన్నారు. మంగళవారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పాలకుర్తి మండలం బసంత్నగర్, గన్ షామ్ దాస్ నగర్ లోని ఓలివర్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యులు స్నేహలత, సురేష్, మరియు కరెస్పాండంట్ జఫ్ఫార్ బేగ్, హెడ్ మాస్టర్ స్వామి ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన బేటి బచావో- బేటి పడావో వారోత్సవాలు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 22 :** బేటి బచావో బేటి పడావో వారోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించినటువంటి బేటి బచావో- బేటి పడావో స్కీం నేటికీ దశాబ్ది కాలం అవుతున్న సందర్భంగా పెద్దపల్లి జిల్లా సంక్షేమ అధికారి పి వేణుగోపాల్ మహిళా సాధికారత కేంద్ర బృందం చేత ఈనెల 22 నుండి మార్చి 8 వరకు జిల్లాలలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని నేడు పెద్దపల్లి పట్టణంలోని వివిధ పాఠశాల విద్యార్థుల చేత ప్రతిజ్ఞ ఆడపిల్లల సంరక్షణ పై అవగాహన కల్పించారు మరియు గవర్నమెంట్ ఆసుపత్రి నందు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అరుణ ,ఫైనాన్షియల్ లిటరసీ. ఎస్ సంధ్య ఆసుపత్రి డాక్టర్లు సూపెరిండెంట్,లయన్స్ క్లబ్ మెంబర్లు డిసిపిఓ కమలాకర్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఉమాదేవి, సఖి సిఏ స్వప్న పోషణ ,అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ , ఐ సి పి ఎస్ బృందం, ఐ సి డి ఎస్ బృందం, కమ్యూనిటీ ఎడ్యుకేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి స్వాగతం పలికిన ఉప్పరి అజయ్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 22 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి నల్లమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డికి, 53వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పరి అజయ్ జిల్లా స్పోర్ట్స్ స్కూల్లోని హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ఉప్పరి అజయ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రికి ఘనంగా సన్మానించారు. అనంతరం రేణికుంట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించే ఉద్దేశం గా అంకురార్పణ చేసింది అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అత్యధికంగా గెలిపించాలని కోరారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

**చురకలు విలేకరి, ధర్మపురి, జనవరి 22 :** ధర్మపురి మండలంలో తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి,ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పర్యటన సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. మంత్రుల పర్యటన ముగిసే వరకు పోలీస్ స్టేషన్ లో ఉంచారు. అరెస్ట్ అయిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేశ్ కుమార్, నాయకులు,ఆనంతుల లక్ష్మణ్,స్థంభంకాడి మహేష్,చిరుత మల్లేశం,సంగి శ్రీనివాస్, చిపిరిశెట్టి రాజన్న తదితరులు ఉన్నారు.

# వేలాల జాతరకు వచ్చే భక్తులకు పూర్తి సౌకర్యాలు కల్పించాలి

**-చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 22 :** మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గం లో గల వేలాల జాతరకు వచ్చే భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో పాటు మంచిర్యాల డిసిపి డిఎఫ్ఓ దేవాదాయ శాఖ అధికారులు స్థానిక అధికారులు తదితరులు తో రివ్యూ నిర్వహించి ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి విఐపి వాహనాలను గుట్ట పైకి పంపకూడదని అధికారులను ఆదేశించారు దేవుడి దర్శనానికి అందరు సమానులే దేవుడి దగ్గర ఎవరూ వీఐపీలు కాదని వివేక్ వెంకటస్వామి అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం మరియు విద్యుత్ దీపాలు టెంట్లు వేయాలని ఆదేశాలు జారీ చేశారు. మహాశివరాత్రి సందర్భంగా వేలాల గట్టు మల్లన్న జాతర ఈసారి ఘనంగా నిర్వహించాలని ఈసారి జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని వివేక్ అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగిన క్షమించేది లేదని అధికారులు మాత్రం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

# జగిత్యాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 22 :** జగిత్యాల ప్రజల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణ 10,25,26,27,39 వార్డులలో టీయూఎఫ్ఐడీసీ నిధులు 80 లక్షలతో అభివృద్ధి పనులకు బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ భూమిపూజ చేశారు. జగిత్యాల బీట్ బజార్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ లో 35 లక్షలతో మరుగుదొడ్లు, మిగులు పనులు పూర్తి కి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రజలు మాస్టర్ ప్లాన్,లె ఔట్ లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని, రియల్ వ్యాపారులు లేఅవుట్ ప్రకారం స్థలాలు విక్రయించాలని, మున్సిపల్ అధికారులు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు అనుమతులు చేపట్టాలన్నారు. మార్కెట్ అభివృద్ధి పనులు ఎన్నికల కోడ్ వల్ల కొంత ఆలస్యం అయిందన్నారు. నూకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల ను జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగిందని, ముఖ్యమంత్రి విదేశీ పర్యటన పూర్తి కాగానే గెజిట్ కూడా వస్తుందన్నారు. జగిత్యాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డులో అభివృద్ధి పనులకు నిదులు మంజూరు చేయటం జరిగిందని, రాబోయే రోజుల్లో ప్రతి వార్డుకు మరిన్ని నిధులు మంజూరు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్లు భారతి రాజయ్య, ఆరుముళ్ళ నరసమ్మ, రజీయోద్దిన్, అస్మా అంజుమ్ షకీల్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,తాజుద్దీన్,ఏఈ శరణ్ తేజ ,కౌన్సిలర్లు,నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్‌తో చారిత్రాత్మక భేటీ

**-మంత్రి శ్రీధర్ బాబు**

**అరుదైన గౌరవం దక్కింది**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 22 :** ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూ ఈ ఎఫ్) వ్యవస్థాపకుడు, ప్రపంచ ఆర్థిక విధానాలను ఆవిష్కరించిన గొప్ప మహనీయుడైన ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్ తో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు దావోస్‌లో నిర్వహించిన చారిత్రాత్మక సమావేశం తెలంగాణ గ్లోబల్ లీడర్‌గా ఎదుగుతున్న దశలో మరొక ముఖ్య ఘట్టంగా నిలిచింది. ఈ సమావేశం తెలంగాణ భవిష్యత్తును అంతర్జాతీయ స్థాయిలో మరింత పైకే తీసుకెళ్లే ప్రణాళికలకు బలమైన పునాది వేయనుంది.ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్ ప్రాధాన్యత : ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్ ప్రపంచ ఆర్థిక వేదికను స్థాపించి, నాల్గవ పారిశ్రామిక విప్లవానికి నాంది పలికిన స్ఫూర్తిదాయక నేత. ప్రపంచ ఆర్థిక విధానాలను, సాంకేతిక అభివృద్ధిని, స్థిరమైన అభివృద్ధిని సమన్వయం చేసే ఆయన దూరదృష్టి, ఆలోచనా సరళి ప్రపంచవ్యాప్తంగా వున్న ప్రభుత్వాలకు, పరిశ్రమలకు మార్గ నిర్దేశం చేస్తోంది.

**సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలు:**

- తెలంగాణ -భారత ఆవిష్కరణల రాజధానిగా ఎదగడంలో కీలకమైన అంశాలు.
- కృత్రిమ మేధస్సు (ఏ ఐ ), క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ సిటీస్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ప్రగతి.
- భవిష్యత్తులో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర.
- స్థిరమైన అభివృద్ధి, వనరుల సమతుల్యంతో కూడిన తెలంగాణ ఆర్థిక వ్యూహాలు.

**ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్ ప్రశంసలు:**

ప్రొఫెసర్ క్లాస్ శ్వాబ్ తెలంగాణ ప్రగతిని అత్యంత ప్రశంసనీయంగా అభివర్ణిస్తూ, ఈ రాష్ట్రం నాల్గవ పారిశ్రామిక విప్లవంలో ముందంజలో నిలుస్తుందని, భవిష్యత్ ఆర్థిక విధానాలను ప్రభావితం చేసే శక్తిగా మారనున్నదని పేర్కొన్నారు. పారిశ్రామిక విప్లవం, సాంకేతిక మార్పుల్లో తెలంగాణ చూపుతున్న నైపుణ్యం ప్రపంచానికి ప్రేరణగా నిలుస్తుందన్నారు.దావోస్ నుండి తెలంగాణ భవిష్యత్తు అంతర్జాతీయ స్థాయిలో వెలుగొందుతోంది.ఈ చారిత్రాత్మక సమావేశం తెలంగాణను ప్రపంచ ఆర్థిక వృద్ధిలో ప్రధాన భాగస్వామిగా మార్చే దిశగా కీలకంగా మారనుంది. భారత ఆర్థిక వ్యవస్థకు తెలంగాణ ముఖ్య కేంద్రంగా అవతరించడానికి, అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ప్రతిభను చాటిచెప్పేలా ఈ భేటీ కీలక పాత్ర పోషించనుంది.తెలంగాణను అంతర్జాతీయ వేదికపై నిలబెట్టడంలో మంత్రి శ్రీధర్ బాబు దూరదృష్టి, నాయకత్వం ప్రత్యేకంగా ప్రశంసనీయం. ఈ సమావేశం ఆయన ప్రతిభను చాటిచెప్పే ఘట్టంగా నిలుస్తోంది. దావోస్‌లో జరిగిన ఈ చారిత్రాత్మక భేటీతో, ప్రపంచ ఆర్థిక వేదికపై తెలంగాణను ప్రభావశీల గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టేందుకు శ్రీధర్ బాబు ప్రయాణం మరింత వేగవంతమైంది.

# ఏ.ఎల్.పి గనిని సందర్శించిన సేఫ్టీ జి.యం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జనవరి 22 :** సింగరేణి కార్పోరేట్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. ముందుగా వారు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్.జి.రీజియన్ సేఫ్టీ జి.ఎం కె.హెచ్.ఎన్.గుప్తా లతో పాటు సంబధిత అధికారులలో జరిగిన సమావేశం లో లాంగ్ వాల్, పనితీరుపై చర్చించారు. ఆనంతరం 3 సిమ్ పంచ్ ఎంట్రీ పనులను, లాంగ్‌వాల్ పురోగతిని పరిశీలించి భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు,సూచనలు ఇచ్చారు.వారు మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య,ఎస్వోటుజియం బండి సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘు రాం, మేనేజర్ కె.జనార్ధన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రవర్తన మార్పులను గుర్తించాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, జనవరి 22 :** సికింద్రాబాద్ లోని మనోవికాస్ నగర్ జాతీయ సంస్థ ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి, ఆర్.సి.ఐ. ఆధ్వర్యంలో మేధో వికాస వైకల్యాలు కలిగిన వ్యక్తి ప్రవర్తనలో సవరణ అనే అంశంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఉత్తీర్ణత సాధించిన పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రిన్సిపాల్ గణేష్ షేర్ గారే చేతుల మీదుగా సర్టిఫికేట్ ను అందుకున్నారు. ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రత్యేక విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరంతర పునరావాస విద్యా కార్యక్రమం లో పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కాలర్ స్వప్న మాట్లాడుతూ పిల్లల ప్రవర్తన లో మార్పులను ముందుగానే గుర్తించి సరైన శిక్షణ ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామని వికలాంగుల హక్కుల చట్టం 2016 వికలాంగులకు సమాన అవకాశాలు మరియు గౌరవప్రదమైన జీవితాలను గడపవచ్చని తెలుపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. స్పెషల్ ఎడ్యుకేటర్ సింగ్ సైని, డా కూన లలిత, డా బొరా సాయి లక్ష్మి, డా అహ్మద్ అతియా తదితరులు పాల్గొన్నారు.

# కవి గంప ఉమాపతికి గిడుగు జాతీయ సాహిత్య పురస్కారం



**చురకలు విలేకరి, కరీంనగర్, జనవరి 22 :** నగరంలోని గాయత్రి నగర్ కు చెందిన ప్రముఖ కవి గంప ఉమాపతి.. గిడుగు రామ్మూర్తి పంతులు స్మారక జాతీయ పురస్కారం అందుకున్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో ఈ స్మారక జాతీయ పురస్కారాన్ని కవి ఉమాపతికి ఫౌండేషన్ నిర్వాహకులు అందజేశారు. గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక సంయుక్తంలో ఇచ్చే ఈ పురస్కారానికి వందలాది మంది కవులు తెలుగు రాష్ట్రాల నుంచి ఉండగా, కరీంనగర్ పట్టణవాసి గంప ఉమాపతికి జాతీయ స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపిక కావడం పట్ల జిల్లాకు చెందిన పలువురు కవులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 22 :** ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామసభల నిర్వహణలో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నారాయణపూర్ రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం గ్రామ సభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరిచ్చిందని అన్నారు.ఈ ప్రభుత్వం తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రాజెక్టుల జాబితాలో నారాయణపూర్ రిజర్వాయర్ ను చేరుస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన సుమారు 70 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రకటించారు. ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీళ్లు అందిస్తుందని అన్నారు. రిజర్వాయర్ ముంపు విషయంలో నారాయణపూర్ ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు. నారాయణపూర్ లో నాలుగు ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగును నింపేం దుకు తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని వివరించారు.రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారందరికీ కార్డు అందుతుందని తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఈనెల 26న మరో నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు.

**జనవరిలోనే ఎల్లంపల్లి జలాలు విడుదల**

గతంలో ఎప్పుడూ లేనివిధంగా జనవరి మాసంలోనే నారాయణపూర్ జలాశయానికి ఎల్లంపల్లి నీరును విడుదల చేశామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మెట్ట ప్రాంతంగా ఉన్న చొప్పదండి నియోజకవర్గంలో జల యజ్ఞంలో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపూర్ జలాశయానికి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. 90 శాతం పనులు కూడా పూర్తి చేసిందని అన్నా రు.మిగిలిన 10 శాతం పనులను గత సర్కారు పట్టించుకోలేదని అన్నారు. నారాయణపూర్ జలాశయం పనులన్నీ పూర్తి చేస్తామని, మిగిలిన ఆయకట్టుకు కూడా నిరందిస్తామని వివరించారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు గతంలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిగణలోకి తీసుకున్నామనికలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అర్హులుగా ఉన్న వారి పేరు గ్రామసభలో లేకపోతే అక్కడే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డుల ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ పాల్గొన్నారు.

# ఆడపిల్లను ప్రోత్సహించాలి



**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 22 :** ఆడపిల్లను ప్రోత్సహించాలని, బాలికను సమాజంలో ఎదగనివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.కరీంనగర్ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలను రక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల అణచివేతకు వ్యతిరేకంగా బేటీ బచావో బేటి పడావో విజయాలను సాధించిందన్నారు. బాలికల రక్షణకు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం కలిసికట్టుగా పనిచేస్తున్నాయని తెలిపారు. బాలిక విద్యను ప్రోత్సహించాలని, సమాజంలో ఎదిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి కె.సబిత, డిసిపిఓ పర్వీన్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, కోఆర్డినేటర్లు శ్రీలత, సంపత్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భూపతిరెడ్డి, డిపో మేనేజర్లు విజయ మాధురి, మల్లయ్య పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో తీరనున్న మంచినీటి కటకట



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగిరి) జనవరి 22 :** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సుందిల్ల గ్రామ జ్యోతినగర్ ఎస్సీ కాలనీ, హౌసింగ్ కాలనీ బోర్డ్ కాలనీ వాసులకు మంత్రి శ్రీధర్ బాబు చొరవతో తాజా మాజీ ఎంపీటీసీ హేమలత బుచ్చిబాబు సహకారంతో తాగునీటి కష్టాలు తీరనున్నాయి.ఈ సందర్భంగా తాజా మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ జ్యోతినగర్ ఎస్సీ కాలనీ,హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు మండల సంబంధిత అధికారులతో మాట్లాడి రామగిరి మండలం స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ 2022,23 సంవత్సరపు నిధుల నుండి ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద జ్యోతునగర్ ఎస్సీకాలనీ, హౌసింగ్ బోర్డ్ లలో మూడు లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది.బుధవారం రోజు గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసుల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి బోర్లు వేయడం జరిగింది. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజల కష్టాలు తెలుసుకొని తాగునీటి సమస్య తీర్చిన తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాటలు కాదు చేతల్లో చేసి చూపించే భగీరథుడు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్పందించిన తీరు పట్ల ప్రజా పాలన పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే తాగునీటి సమస్య పరిష్కారానికి సహకరించిన తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు,గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,ముస్కుల నరేందర్ రెడ్డి,కొరకొప్పుల సత్యం, మాటూరి లక్ష్మణ్,రామగిరి రాయమల్లు,ముస్కుల దేవేందర్ రెడ్డి,వేముల సతీష్,లకు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్జల మొగిలి, మోహన్,కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# గుళ్లో పెండ్లి చేసుకున్నారు...
# పోలీస్ స్టేషన్‌లో విడిపోయారు...



**-ప్రేమికులిద్దరు ఇష్టపడ్డారు హైదరాబాద్ లోని ఓగుళ్లో పెండ్లి చేసుకున్నారు**
**-తల్లిదండ్రుల కౌన్సిలింగ్ లో విడిపోయారు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జనవరి 22 :** ప్రేమికులిద్దరు ఇష్ట పడ్డారు హైదరాబాద్ లోని ఓగుళ్లో పెండ్లి చేసుకున్నారు.తల్లిదండ్రుల కౌన్సిలింగ్ లో 24 గంటల వ్యవదిలోనే విడిపోయిన సంఘటన బుధవారం జరిగింది.రక్షణకల్పించాలని వచ్చి పోలీస్ స్టేషన్ లో తల్లి దండ్రుల కౌన్సిలింగ్‌లో పెళ్లి నాకిష్టం లేదంటూ వీడి పోయారు.ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట కిష్టునాయక్ తండాకు చెందిన భాను ప్రసాద్కామారెడ్డి జిల్లా ఉగ్రవాయి భవానిపేట తండాకు చెందిన పుష్ప ఇద్దరు ఇష్టపడ్డారు, పెళ్లి చేసుకుందాం అని అనుకున్నారు, దీనికి ఇరువురి తల్లిదండ్రులు అంగీకరించలేదని తెలిసింది దీంతో ఆ ప్రేమ జంట హైదరాబాద్ లోని ఓ గుళ్లో ప్రేమ వివాహం చేసుకున్నారు, ఆనంతరం ఎల్లారెడ్డిపేట పోలీసులను బుధవారం ఆశ్రయించారు, వారి వివాహానికి సంబంధించిన సెల్లు ద్వారా తీసిన పోటొలను , వీడియో క్లిప్పింగ్ లను ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో చూపి వారిద్దరూ మేజర్లు కావడంతో రక్షణ కల్పించాలని కోరారు, కాగా పోలీసులు ఇరు కుటుంబాలను స్టేషన్ కు పిలిపించి బుధవారం కౌన్సిలింగ్ చేసినట్లు సమాచారం.తల్లిదండ్రుల కౌన్సిలింగ్ లో అమ్మాయి. పుష్ప ఈ పెళ్లి నాకిష్టం లేదని పోలీసులతో తేల్చి చెప్పడంతో పెళ్లి చేసుకున్న ప్రేమ జంట 24 గంటల్లో వీడి పోయినట్లు అయింది.ప్రేమికులను వారి తల్లిదండ్రులను జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రానికి ఎల్లారెడ్డి పేట పోలీసులు తరలించారు.

# ఏడాది కింద స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయి..?

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ జనవరి 22 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని..? ఇటీవల కుల గణన సర్వే పేరిట స్వీకరించిన డేటా ఏమైందని..? ఏడాదికాలంగా ఎన్ని ప్రజాపాలన అప్లికేషన్లు పరిష్కరించారో చెప్పకుండా మళ్లీ ప్రజా పాలన దరఖాస్తుల పేరిట గ్రామ సభలు నిర్వహించి ఏం చేస్తారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంగా వివిధ పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం, అర్హులను, లబ్ధిదారులను సంబంధిత కార్యాలయాల చుట్టూ తిప్పిస్తూ జనాలతో ఆటలాడు కుంటుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రజాపాలన పేరిట దరఖాస్తులను స్వీకరించి వాటిలో ఏ ఒక్కరి అప్లికేషన్ అయిన పరిష్కరించకుండా అటకెక్కిం చిందన్నారు. మళ్లీ కుల గణన సర్వే పేరిట కుటుంబ పూర్తి డేటాను సేకరించి , ఇందులో కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన వారికి రేషన్ కార్డులను ఇచ్చిందని ఆయన ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ రైతు రుణమాఫీ కొందరికే చేసి , రుణమాఫీ కాని రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో తిరిగేలా చేసిందని,సంబంధిత వివరాలతో అప్లికేషన్లు తీసుకొని నేటికీ అనేక మంది రైతులకు రుణమాఫీ చేయ కుండాగోసపెడుతుందన్నారు. దరఖా స్తులు,ప్రజల డేటాను స్వీకరించి కాంగ్రెస్ ఏడాది కాలంలో సాధిం చిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే బాహాటంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేయోభి లాషులకే పథకాలు ఇస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నప్పుడు దరఖాస్తుల స్వీకరణ ఎందుకని ఆయన ప్రశ్నించారు. అసలైన అర్హులకు, లబ్ధిదారులకు న్యాయం చేయకుండా వాళ్లను కార్యాలయాల చుట్టూ తిప్పు కోవడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం ప్రజా పాలన పేరిట ఏర్పాటుచేసిన గ్రామసభల్లో గతంలో ఎంతమంది వివిధ పథకాల కోసం ప్రజాపాలన దరఖాస్తులు పెట్టుకున్నారో వారి పేర్లను కూడా గ్రామ వార్డు సభల్లో అధికారులు చదవాలన్నారు. మళ్లీ ప్రజాపాలన కొత్త దరఖాస్తులు ఎందుకో కూడా చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు వీటికి సమాధానం చెప్పకుండా కేవలం దరఖాస్తులు స్వీకరించే ప్రయత్నం చేస్తుందని,రాబోయే లోకల్ ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న నయా డ్రామా మాత్రమేన న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రజల సమస్యలను పరిష్కరిం చకుండా దరఖాస్తులు స్వీకరణతో టైంపాస్ పాలన కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు.